ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలుగు దిన పత్రిక
సంపుటి : 01 సంచిక : 77 గుంటూరు, గురువారం 27- 11 - 2025 పేజీలు : 4 వెల. 2 /-




## ఇమ్రాన్ ఖాన్‌కు ఏమైంది..



**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ ను జైలులోనే హతమార్చారంటూ సోషల్ మీడియాల్లో దిగ్భ్రాంతికరమైన కథనాలు వెలువడుతున్నాయి. వీటికి సంబంధించినవిగా చెబుతున్న ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. 2023 నుంచి అడియాలా జైలులో ఉంటున్న ఇమ్రాన్ ఖాన్‌ను జైలులో టార్చర్ పెట్టి చంపేశారని కథనాలు వెలువడుతున్నాయి. పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఐఎస్ఐ, అసిమ్ మునీర్ కలిసి ఆయనను హత మార్చినట్లు బలూచిస్థాన్ విదేశాంగ శాక తమ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. అయితే ఈ కథనా లను అధికారింగా ఇంకా ఎవరూ ధ్రువీకరిం చలేదు. ఇమ్రాన్ ఖాన్‌కు సంబంధిం చిన వార్తలు సోషల్ మీడియోలో రావడంతో పెద్ద ఎత్తున

2లో

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, నవంబర్ 26 క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. రేర్ ఎర్త్ మ్యాగ్నెట్ ప్రొడక్షన్ కు రూ. 7,280 కోట్లు కేటాయించిందని తెలిపారు. పుణె నగరంలో మెట్రో రైలు పొడిగింపునకు రూ. 9,858 కోట్లు కేటాయించినట్లు వివరించారు. దేవభూమి ద్వారక – కర్నాలస్ రైల్వే




లైన్ డబ్లింగ్ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. అందుకు రూ. 1,457 కోట్లు

2లో

# కష్టమే మార్గం.. లక్ష్యమే గమ్యం..

## విద్యార్థులకు చంద్రబాబు స్ఫూర్తిదాయక సందేశం



స్టూడెంట్స్ అసెంబ్లీ' కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యార్థులకు ఆదర్శవచనాలు అందించారు. నిరంతర శ్రమ, సమయోచిత నిర్ణయాలు తీసుకోగలిగితే ఏ లక్ష్యమైనా సాధ్యమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మాక్ అసెంబ్లీలో ఎటువంటి సంకోచం లేకుండా అద్భుతంగా మాట్లాడారని ప్రత్యేకంగా ప్రశంసించారు. సంక్షోభాలను ఎదుర్కొనే ధైర్యం, వాటిని అవకాశాలుగా మలచుకునే దూరదృష్టి ఉంటేనే జీవితంలో ముందడుగు వేయగలమని సీఎం సూచించారు. ‘‘కష్టపడకుండా ఏ ఫలితమూ రాదు.. మీరు అనుకున్న గమ్యం చేరాలంటే శ్రమ అనివార్యం’’ అని స్పష్టంగా చెప్పారు. ఈ మాటలు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపాయి.డా. బీఆర్ అంబేద్కర్‌ను గురించి మాట్లాడుతూ.. ఆ మహానుభావుడు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారని చంద్రబాబు గుర్తు చేశారు. సామాజిక న్యాయం కోసం, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలు యువతకు ఎప్పటికీ ఆదర్శమని పేర్కొన్నారు.విద్యార్థులతో జరిగిన ఈ పరస్పర చర్చ ఎంతో ఉత్సాహవంతంగా సాగింది. తమ ఆలోచనలను నిర్భయంగా వ్యక్తీకరించిన విద్యార్థులను చూసి సీఎం ఆనందం వ్యక్తం చేశారు. యువతలోని ఈ ఉత్సాహమే రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది అని ఆయన నమ్మకంగా చెప్పారు.

## వేగం పెరిగితే.. వాహనం సీజ్..



సచివాలయంలో బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం జరిగింది. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో రోడ్ సేఫ్టీ ఏజెన్సీల నియామకం, రాష్ట్ర రహదారి భద్రతా నిధి, రహదారులపై బ్లాక్ స్పాట్లను సరిదిద్దటం, ప్రమాదాలను నివారించేలా క్రాష్ బారియర్లు, డ్రైవర్లకు శిక్షణా కార్యక్రమాలు తదితర అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ప్రతీ మూడు నెలలకు ఓ మారు ఈ అంశాలపై పురోగతిని సమీక్షించుకునేలా రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ 15,462 రహదారి ప్రమాదాల్లో 6,433 మంది మృతి చెందటం ఆందోళనకరమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

అయితే ఇందులో మూడో వంతు ప్రమాదాలు ద్విచక్ర వాహనాల వల్ల జరిగినవేనని, 53 శాతం మేర ప్రమాదాలు కార్లు, ద్విచక్ర వాహనదారుల సెల్ఫ్ యాక్సిడెంట్లు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రహదారి ప్రమాదాల్లో ఏపీ దేశంలో 8వ స్థానంలో ఉండటంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు, తిరుపతి, పలనాడు, అన్నమయ్య, కాకినాడ జిల్లాల్లో అత్యధికంగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య ఎక్కువ ఉండటంపై కారణాలు ఆరా తీయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

వాస్తవానికి ఓవర్ స్పీడ్ కారణంగా 79 శాతం మేర, రాంగ్ సైడ్ డ్రైవింగ్ కారణంగా 3 శాతం, మద్యం, మొబైల్ ఫోన్ల కారణంగా 1 శాతం చొప్పున ప్రమాదాలు జరుగుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జాతీయ రహదారులపై 42 శాతం ప్రమాదాలు చోటు చేసుకుంటుంటే రాష్ట్ర రహదారుల పై 21 శాతం మేర ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.

నిబంధనల మేరకు స్పీడ్ గవర్నర్ల

2లో

## రాజ్యాంగ విలువలను కాపాడుకుంటాం




**అమరావతి, నవంబరు 26** రాజ్యాంగ దినోత్సవం, జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. భారత రాజ్యాంగ సూత్రాలు

మార్గనిర్దేశం చేస్తాయి: సీఎం చంద్రబాబు

'భారత పౌరులందరికీ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు, మనం భారత రాజ్యాంగాన్ని స్వీకరించిన రోజును గుర్తుచేసుకుంటూ, ఇందులో పొందుపరిచిన విలువలను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. మన రాజ్యాంగ నిర్మాతలను, ముఖ్యంగా దాని ప్రధాన వాస్తుశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ని గౌరవిస్తాం. వారి దార్శనిక నాయకత్వంలో, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావంతో మన ప్రజాస్వామ్యానికి పునాది వేశారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్‌ను నిర్మించడానికి మనం కృషి చేస్తున్నప్పుడు, మన రాజ్యాంగ సూత్రాలు మనకు మార్గనిర్దేశం చేస్తాయి' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

అంబేద్కర్ సేవలు స్మరించుకుందాం: మంత్రి నారా లోకేశ్

'రాజ్యాంగ దినోత్సవం, జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా ఏపీ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మన హక్కులకు పెద్దదిక్కుగా నిలిచిన రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ రచనా కమిటీ సేవలు స్మరించుకుందాం. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం. రాజ్యాంగ దినోత్సవాన్నిఏపీ ప్రభుత్వం వినూత్నంగా జరుపుతోంది. రాజ్యాంగం విలువల గురించి చిన్ననాటి నుంచే అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వ

2లో

## వైసీపీ నేత సజ్జలపై టీడీపీ నేత బుద్దా వెంకన్న ఫైర్

వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సజ్జల మళ్లీ నోటి దూల మొదలుపెట్టారని, వైసీపీలో ఆయనొక శకుని, శూర్పణఖ లాంటి వారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుపై

2లో



## జగన్ మీడియాపై కేసు నమోదు

పొన్నూరు, నవంబరు 26 అసత్య కథనాలు ప్రసారం చేసి పరువుకు భంగం కలిగించిన ఘటనలో బాధితుని ఫిర్యాదు మేరకు జగన్ మీడియాపై గుంటూరు జిల్లా పొన్నూరు అర్బన్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. అర్బన్ సీఐ ఎల్ వీరానాయక్ కథనం ప్రకారం... 'పొన్నూరు పట్టణానికి చెందిన లింగేశ్వర స్వామి ఆలయ ట్రస్టు బోర్డు సభ్యుడు ఏలూరి చెన్నయ్య పోలీసులకు జగన్ పత్రికపై ఫిర్యాదు చేశారు. ప్రకాశం జిల్లా గిద్దలూరులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ఆభరణాల చోరీ కేసులో చెన్నయ్య చోరికి పాల్పడినట్లు జగన్ మీడియాలో కథనాలు ప్రచురించారు. ప్రసారం చేశారు. అంతే కాకుండా ఒంగోలు పోలీసులు చెన్నయ్య



గృహంలో తనిఖీలు నిర్వహించి వెండి నగదు స్వాధీనం చేసుకున్నట్లు నిరాధారమైన ఆరోపణలు చేసినట్లు ఫిర్యాదులో తెలిపారు. అంతే కాకుండా ఈ కథనంలో పొన్నూరు ఎమ్మెల్యే

2లో

## శ్రీకాళహస్తి టైల్స్ పరిశ్రమలో పేలుడు

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో ప్రమాదం చోటు చేసుకుంది. ఓ టైల్స్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం సంభవించి ఇద్దరు చనిపోయారు.



2లో

# ఇమ్రాన్ ఖాన్‌కు ఏమైంది..

ఆయన మద్దతుదారులు జైలు బయట గుమిగూ డినట్టు, ఇమ్రాన్ ఖాన్ కుటుంబ సభ్యులను జైలులోకి అనుమతించాలని డిమాండ్లు చేస్తున్న ట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫోటోలు కూడా వైరల్ అవుతున్నాయి. అడియాలా జైలులోనే ఆయనను హత్య చేసినట్టు పాకిస్థాన్ సోషల్ మీడియాలో కాకుండా అఫ్గాన్ మీడియాలోనూ కథనాలు వస్తున్నాయి.

కొద్ది నెలలుగా బాహ్యప్రపంచానికి దూరంగా..

కాగా, గత కొద్ది నెలలుగా ఇమ్రాన్ ఖాన్ వివరాలు బయటకు రావడం లేదు. ఆయనను కలవడానికి వీల్లేదంటూ కుటుంబసభ్యులు, మిత్రులు, రాజకీయనాయకులపై ఆంక్షలు విధించినట్టు చెబుతున్నారు. ఇమ్రాన్ సోదరీమణులు మంగళవారంనాడు ఆయనను కలిసేందుకు ప్రయత్నించినప్పటికీ అధికారులు నిరాకరించడంతో ఇమ్రాన్ జైలులోనే మరణించారనే వార్తలు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. అనారోగ్యంతో ఇమ్రాన్ మరణించి ఉంటారనే వార్తలు కూడా వినిపిస్తున్నప్పటికీ అధికారికంగా ధ్రువీకరించే ఆధారాలు మాత్రం బయటకు రాలేదు.

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

కేటాయించినట్లు చెప్పారు. బద్లాపూర్ – కర్జాత్ థర్డ్, ఫోర్త్ రైల్వే పనులకు సైతం అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. ఈ రోజు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 19, 919 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ఈ ప్రాజెక్టులన్నీ సకాలంలో పూర్తవుతాయని మంత్రి అశ్విని వైష్ణవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. మంబై సమీపంలోని బద్లాపూర్ – కర్జాత్ లైన్, గుజరాత్‌లోని ద్వారకా లైన్‌లకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులు ద్వారా లక్షలాది మంది ప్రయాణికులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుతుందన్నారు. అలాగే ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. పుణే మెట్రోకు కేంద్రం రూ. 9,858 కోట్లు గ్రాంట్‌ను అందించనుందన్నారు. దీని ద్వారా 32 కిలోమీటర్ల మేర కొత్త లైన్ వేసేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. ఈ మార్గం ఖరడి నుంచి ఖడక్వాస్లా వరకు, నల్ స్టాప్ నుంచి మాణిక్ బాగ్ వరకు ఈ మెట్రో రైలు నడవనుందన్నారు. ట్రాఫిక్ జామ్‌తో నిత్య నరకం చూస్తున్న పుణే వాసులకు ఇది పెద్ద ఉపశమనం కలిగిస్తుందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడాన్ని తగ్గించి.. స్వదేశంలోనే దీనిని అభివృద్ధి చేసుకునే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. దాంతో రేర్ ఎర్త్ మ్యాగ్నెట్ ప్రొడక్షన్ పథకానికి కేంద్రం శ్రీకారం చుట్టింది. ఈ పథకానికి బడ్జెట్‌లో రూ. 7,280 కోట్లు కేటాయించింది. భారత్‌లో హైటెక్ మాగ్నెట్లను తయారు చేయడమే దీని లక్ష్యం. ఈ మాగ్నెట్లను ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు.

## రాజ్యాంగ విలువలను కాపాడుకుంటాం:సీఎం చంద్రబాబు

పాఠశాలల విద్యార్థులతో స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహిస్తున్నాం. మా విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా సభను ఎలా నడిపిస్తారోననే ఆసక్తి అందరిలో నెలకొంది. స్టూడెంట్ అసెంబ్లీ పూర్తి అయ్యాక విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా బొమ్మలు, సులభమైన భాషలో రూపొందించిన బాలల భారత రాజ్యాంగం ఆవిష్కరిస్తాం' అని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# వైసీపీ నేత సజ్జలపై టీడీపీ నేత బుద్దా వెంకన్న ఫైర్

కేసులున్నాయంటూ సజ్జల మాట్లాడటం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. విజయవాడలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఎన్నో విచారణలు చేసినా చంద్రబాబుపై ఎలాంటి తప్పులు నిరూపించలేకపోయారని బుద్దా వెంకన్న గుర్తుచేశారు. జగన్ అన్యాయంగా కేసులు పెడితే ప్రజలే చంద్రబాబుకు అండగా నిలిచారన్నారు. అందుకే ఎన్నికల్లో 151 సీట్ల నుంచి వైసీపీని 11 స్థానాలకు పరిమితం చేసి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని విమర్శించారు. రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్న సజ్జల, గత ఐదేళ్లలో గంజాయి సాగు చేయించి కోట్లు దండుకున్నారని ఆరోపించారు.వైసీపీ నాశనానికి సజ్జల మూల కారణమని మీ పార్టీ నేతలే చెబుతున్నారు. మద్యం ద్వారా పేదల ప్రాణాలు తీసి కోట్లు దోచుకున్నారు కాబట్టే కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. త్వరలోనే నీ పాత్ర బయటకొస్తుంది, నువ్వు జైలుకు వెళ్లడం ఖాయం అని బుద్దా వెంకన్న హెచ్చరించారు. వల్లభనేని వంశీ, జోగి రమేశ్‌ల వెనుక సూత్రధారి సజ్జలనే అని సజ్జల తప్పకుండా జైలుకు వెళతారని జోస్యం చెప్పారు. మీ గురించి విజయసాయిరెడ్డి మొత్తం చెప్పేశారని అన్నారు.ర్యాలీలకు, విదేశీ పర్యటనలకు వెళ్లే జగన్‌కు కోర్టుకు వెళ్లాలంటే అనారోగ్యం గుర్తుకొస్తుంది. చంద్రబాబును అన్యాయంగా టచ్ చేస్తేనే మీ పార్టీ అడ్రస్ గల్లంతైంది. మళ్లీ టచ్ చేసే దమ్ము, ధైర్యం మీకెక్కడివి మీడియా ఉందని ఇష్టమొచ్చినట్లు మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తే సహించేది లేదు అని బుద్దా వెంకన్న స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# జగన్ మీడియాపై కేసు నమోదు

ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌పై అత్యంత హేయమైన అభూత కల్పనలతో కూడిన వ్యాఖ్యలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. జగన్ పత్రికలో ఉద్దేశపూర్వకంగా తనను, ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌ను ప్రజల దృష్టిలో చులకన చేసే విధంగా ప్రచారం చేశారని, జగన్ టీవీలో వచ్చిన ప్రసారాన్ని కొందరు సోషల్ మీడియాలో వైరల్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై అర్బన్ పోలీసులు జగన్ మీడియా ప్రతినిధులు తలారి సురేంద్రనాథ్, వై అశోక్‌వర్ధన్, యాజమాన్యం, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ వివరించారు.

# వేగం పెరిగితే.. వాహనం సీజ్..

నిబంధనల మేరకు స్పీడ్ గవర్నర్లు అమిత వేగాన్ని నియంత్రించేందుకు వీలుగా ట్రాన్స్‌పోర్టు వాహనాల్లో స్పీడ్ గవర్నర్లను నిబంధనల మేరకు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే రవాణేతర వాహనాలకూ వీటిని ఏర్పాటు చేసే అంశంపై ఆలోచన చేయాలని పేర్కొన్నారు. వాహనాల వేగాన్ని ఎప్పటికప్పుడు గుర్తించేందుకు జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై ఇరువైపుల ప్రతీ అర కిలోమీటరు పరిధిని కవర్ చేసేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీ అధికారులకు సీఎం ఆదేశాలిచ్చారు. వీటిని ఆర్టీజీఎస్‌తో అనుసంధానించటంతో పాటు వెహికిల్ ట్రాకింగ్ కోసం ఓ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని రవాణాశాఖకు సూచనలిచ్చారు. హెచ్చరికలు జారీ చేసినా అమిత వేగంగా ప్రయాణించే వాహనాలను సీజ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మూడు నెలల్లో వేగ నియంత్రణపై చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు కమిటీ మార్గ నిర్దేశాల మేరకు అన్ని చర్యలూ చేపట్టాలని సీఎం సూచనలిచ్చారు. డ్రైవర్ల శిక్షణకు కూడా ఆధునిక డ్రైవింగ్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. దర్శి, ఆదోని డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రోడ్ సైన్లు, రహదారుల పై బ్లాక్ స్పాట్లను సరిచేయటం, పాద చారులకు సదుపాయాలు, మార్కింగ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతీయ రహదారుల పై ఉన్న 680 బ్లాక్ స్పాట్లను సరిదిద్దాలని సీఎం ఆదేశించారు.

వాహనాల అల్టరేషన్లపై చర్యలు

అనధికారికంగా వాహనాల్లో మార్పు చేర్పులపై కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బస్ బిల్డింగ్ కోడ్ ప్రకారం అనధికార ఆల్టరేషన్స్ ఉండేందుకు వీల్లేదని అన్నారు. ఈ సమస్యను అధిగమించటానికి ఉన్న ప్రత్యామ్నాయ మార్గాల్ని అన్వేషించాలన్నారు. అనధికారికంగా మార్చేసిన స్లీపర్ బస్సుల కారణంగా ప్రమాదాల తీవ్రత మరింతగా పెరుగుతోందని అన్నారు. నాగాలాండ్ లాంటి ఈశాన్య రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్లు చేయించడానికి కారణాలేమిటన్న దానిపై అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా రాష్ట్ర రెవెన్యూ దెబ్బతినకుండా ఏపీలోనూ మార్పు చేర్పులపై ఆలోచన చేయాలని స్పష్టం చేశారు. స్లీపర్ బస్సులు వివిధ రాష్ట్రాల్లో వాహన పర్మిట్లపై కేంద్రానికి లేఖ రాయాలన్నారు. దీనిపై అధికారులు సమాధానం ఇస్తూ ఇప్పటి వరకూ అనధికారికంగా ఆల్టరేషన్ చేసిన ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిషన్ ఉన్న 134 బస్సులను సీజ్ చేసినట్టు సీఎంకు తెలిపారు.

పాఠశాలల బస్సుల్ని కూడా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నామని పేర్కొన్నారు. రవాణేతర వాహనాల్లో స్పీడ్ గవర్నెన్సు విధానంపై కేంద్రాన్ని సంప్రదిస్తున్నట్టు తెలిపారు. రహదారులపై ప్రమాదాల సమయంలో అత్యంత వేగంగా సమీపంలోని ఆస్పత్రులకు బాధితుల్ని తరలించేందుకు 108 అంబులెన్సులు, జాతీయ రహదారుల అంబులెన్స్ లను ఇంటిగ్రేట్ చేయాలని స్పష్టం చేశారు. అలాగే ప్రమాదాల్లో గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించే వారిని ప్రోత్సహించేలా చర్యలు ఉండాలన్నారు.

జరిమానాల కంటే ముందు హెచ్చరికలు జారీ

డ్రైవింగ్ నిబంధనల్ని ఉల్లంఘనల కేసుల్లో జరిమానాల కంటే ముందు హెచ్చరికలు జారీ చేయాలని సీఎం సూచించారు. ఐదుసార్ల కంటే ఎక్కువగా నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేసేలా త్వరలోనే కేంద్రం నోటిఫికేషన్ జారీ చేయాలని భావిస్తున్నట్టు అధికారులు వివరించారు. ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి. ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర రహదారులు, మున్సిపాలిటీల్లో ట్రాఫిక్ మార్కింగ్ , రోడ్ మార్కింగ్ లను సరిచేయాలని అన్నారు.

వాహనాల ఫిట్ నెస్ కోసం ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్నారు. రీహాబిలిటేషన్ సెంటర్ ను ఏపీలో ఏర్పాటు చేసే అంశం పరిశీలించాలని.. రోడ్ సేఫ్టీ యాక్షన్ ప్లాన్ మేరకు పోలీసు, రవాణా, ఇంజనీరింగ్, వైద్యారోగ్యం, ఎక్సైజ్ శాఖలను సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. రోడ్ సేఫ్టీ అంశాలపై విస్తృతంగా ప్రచారం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సెలబ్రిటీలు, ప్రజాప్రతినిధులు ట్రాఫిక్ సెన్సిటైజ్ చేసేలా సందేశాలు ఇచ్చేలా చూడాలన్నారు. ప్రతీ ఏటా నవంబరు నెలలో 3వ ఆదివారం రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో రోడ్ సేఫ్టీ కార్యక్రమాన్ని నిర్వహిద్దామని స్పష్టం చేశారు.

# శ్రీకాళహస్తి టైల్స్ పరిశ్రమలో పేలుడు

మరికొందరు కూలీలకు తీవ్రగాయాలయ్యాయి. శ్రీకాళహస్తి మండలం ఎల్లంపాడు సమీపంలోని ఓ టైల్స్ ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అయితే గ్యాస్ సిలిండర్ పేలడమే ప్రమాదానికి కారణంగా తెలిసింది. ఈ ప్రమాద ఘటనలో పాండు, పోతురాజు అనే ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరి కొంతమంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స కోసం వెంకటగిరి ఆసుపత్రికి తరలించారు. మరోవైపు ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే శ్రీకాళహస్తి గ్రామీణ పోలీసులు అక్కడకు చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు.

వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

మరోవైపు వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు చోరీ చేసిన ఘటన సూళ్లూరుపేట గ్రామీణం పరిధిలో చోటుచేసుకుంది. సూళ్లూరుపేట విద్యుత్తు కార్యాలయం వద్ద ఈ ఘటన జరిగింది. ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మోటారు సైకిల్ మీద వచ్చి ఓ వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లారు. చోరీ చేసిన గొలుసు మూడు సవర్లు ఉంటుందని బాధితురాలు చెప్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం సాయంత్రం మంగమ్మ అనే వృద్ధురాలు రోడ్డుపై నడిచి వెళ్తున్నారు. బాపూజీ కాలనీలోని కూతురి ఇంటి నుంచి బొగ్గుల వీధిలోని సొంత ఇంటికి వెళ్తున్నారు.

అయితే ఈ సమయంలోనే కరెంట్ ఆఫీసు వద్దకు రాగానే ఇద్దరు గుర్తుతెలియని దుండగులు బైక్ మీద వచ్చారు. మంగమ్మ మెడలోని బంగారు గొలుసును లాక్కొని వెళ్లారు. దీంతో బాధితురాలు లబోదిబోమంటూ స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. ఆ చుట్టుపక్కల సీసీ ఫుటేజీని పరిశీలించారు. ఈ సమయంలో నంబరు ప్లేట్ లేని ఓ ద్విచక్రవాహనం మీద వచ్చిన ఇద్దరు యువకులు వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును చోరీ చేసినట్లు గుర్తించారు. ఇద్దరు దుండగులను గుర్తించేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.

## రాజ్యాంగంను పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



.క్రోసూర్...... భారత రాజ్యాంగం 76వ దినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు. ఆదేశాల మేరకు క్రోసూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అప్పారావు. అనుమల కోటిరెడ్డి. షేక్ గఫూర్. గార్లపాటి దాసు. ఆధ్వర్యంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర ఉన్న .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. మరియు డాక్టర్ బాబు జగజీవన్ రామ్. విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భముగా గార్లపాటి దాసు మాట్లాడుతూ రాజ్యాంగం కేవలం న్యాయవాదుల పత్రం కాదు. రాజ్యాంగం ప్రజాస్వామ్యం. న్యాయం. స్వేచ్ఛ.సమానత్వానికి పునాది అని అన్నారు .ఈ సందర్భముగా రాష్ట్ర ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు...



గోకవరం నవంబర్ 26 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను కోరుకొండ గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కోరుకొండ బస్టాండ్ లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015 నవంబర్ 19న కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. రాజ్యాంగ కమిటీకి అధ్యక్షుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యవహరించి, రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ రోజు మనం ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, గ్రామస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# చినగార్లపాడులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



క్రైం కౌంటర్ కారంపూడి మండలంలోని చినగార్లపాడు గ్రామంలో రజకుల బజార్ లో రూ.10 లక్షలతో ఉపాధిహామీ పథకం నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని కూటమి నాయకులు పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణానికి సహకరించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి, నాయకులకు గ్రామ టీడీపీ నేతలు లాయర్ చల్లా వెంకటేశ్వరరావు, చల్లా శ్రీను, బత్తుల శ్రీను, పాశం శ్రీను, చల్లా తిరుపతమ్మ, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 25 లక్షలు రూపాయలతో స్వర్ణ వేలాయుధం..

## భక్తులు కంబాల శ్రీనివాసరావు సంకల్పం... తొలితగా 13 లక్షలు రూపాయలతో 100 గ్రాములు బంగారం కొనుగోలు...






గోకవరం నవంబర్ 26 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ గ్రామం ప్రధాన రహదారిలో కొలివై ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 25 లక్షలు రూపాయల వ్యయంతో స్వర్ణ వేలాయుధం చేయించడానికి భక్తులు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు సంకల్పించారు. గురువారం కోరుకొండలో ప్రారంభమైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహెూత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. తొలిత ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆయన ఘన స్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు. ఆలయంలో స్వామివారి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవలే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ నూతన పున :ప్రతిష్ట జరిగిందన్నారు. అప్పుడు ఆలయాన్ని సందర్శించినప్పుడు స్వామివారి చేతిలో ఉండే ఆయుధమైనా వేలాయుధం 25 లక్షలు రూపాయల వ్యయంతో, స్వర్ణ వేలాయుధం చేయిస్తానని, ప్రకటించడం జరిగిందన్నారు. అప్పుడు మాజీ సర్పంచ్ కటకం చలంకి లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందని, ఆయన వాటితో తులం బంగారం కొనుగోలు చేశారన్నారు. మంగళవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి రాజమహేంద్రవరం భీమా జ్యువెలర్స్ లో 13 లక్షల రూపాయలతో 24 క్యారెట్ల 100 గ్రాములు బంగారాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ బంగారాన్ని షష్టి సందర్భంగా స్వామివారి సన్నిధిలో పెట్టడం జరిగిందన్నారు. అలాగే డిశంబర్ నెలలో మరో 14 తులాల బంగారాన్ని కొనుగోలు చేసి మొత్తం 25 తులాల బంగారంతో వేలాయుధం తయారు చేయించి, కోరుకొండ మండలంలో ప్రతి గ్రామానికి ప్రజల దర్శనార్థం ఊరేగించి, స్వామివారికి అలంకరించడం జరుగుతుందన్నారు. అలాగే కాప వీరబాబు అనే వ్యక్తి గత రెండేళ్ల క్రితం రథం కింద పడి కాలు నలిగిపోయి, కాలును తొలగించారు. కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి సహాయం చేయాలని కోరగా స్పందించిన ఆయన జైపూర్ నుంచి లక్ష రూపాయలు వ్యయంతో కృత్రిమ కాలును తెప్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆలయ బ్రాహ్మణులు ఉండటానికి వసతి గృహాన్ని నిర్మించాలని కమిటీ సభ్యులు కోరగా, నిర్మాణానికి సహాయం అందిస్తానని ప్రకటించారు. అనంతరం రామసేన కార్యాలయం వద్ద భక్తులకు పులిహెూర ప్రసాదాన్ని పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం



: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు గ్రామంలో శ్యామ్ మిత్రమండలి ఆధ్వర్యంలో మిత్రమండలి అధ్యక్షులు శిఖా శాంసన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు మన రాజ్యాంగ ముసాయిదాను రాజ్యాంగ పరిషత్ 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదించి చట్టంగా మార్చిందన్నారు మన రాజ్యాంగం జనవరి 26, 1950 నుండి అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు మనం అందరం రాజ్యాంగానికి విధేయులుగా మన దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని శాంసన్ పిలుపునిచ్చారు మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి అందుకోసం దేవుని మీద కానీ, మహానుభావుల మీద గాని ఆధారపడవద్దని అంబేద్కర్ అన్నారని ఆయన పేర్కొన్నారు రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశేష కృషి చేశారన్నారు రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు అంబేద్కర్ ఈ దేశ ప్రజల ఉమ్మడి ఆస్తి అన్నారు ఆయన ఆలోచనలు ఆదర్శాలు నేటి తరానికి కాక భవిష్యత్తు తరాలకు కూడా స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మిత్ర మండలి కార్యదర్శి షేక్ జానీ భాష తదితరులు పాల్గొన్నారు

# జాన్ సైదులు కుమార్తెకి ఆశీస్సులు అందజేసిన కొమ్మలపాటి



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గం అమరావతి మండలం ఎంద్రాయి గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ జాన్ సైదులు కుమార్త్ వివాహ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి నూతన వధువుని ఆశీర్వదించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

# సమస్యలు లేని నియోజకవర్గంగా పెదకూరపాడును తీర్చిదిద్దటమే ధ్యేయం ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : సమస్యలు లేని నియోజకవర్గంగా పెదకూరపాడు ని తీర్చిదిద్దటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పని చేస్తున్నాడని ఎమ్మెల్యే బుధవారం అన్నారు క్రోసూరు మండలం బయ్యవరంలో జరిగిన 100 రోజులు 100 గ్రామాల కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్.ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కి తమ సమస్యలు విన్నవించుకునేందుకు తరలి వచ్చిన గ్రామస్థులు.
ప్రజల సమస్యను నేరుగా విని వాటిని పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే.ప్రతి ఒక్కరి సమస్యను పరిశించే దిశగా 100 రోజులు 100 గ్రామాల పర్యటన సాగుతుందన్న ఎమ్మెల్యే రెవెన్యూ సమస్యలను చిత్త శుద్ధితో మపరిష్కరించేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నామన్న ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు సుధా సాంబశివరావు, శివన్నారాయణ చైర్ పర్సన్ శివ నాగేశ్వరరావు, మార్కెట్ ఆ డైరెక్టర్ మందడి నారాయణ, కూటమి కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు కోసూరు మండల ఎస్సై రవికుమార్ కార్యక్రమానికి ఎలాంటి అవాంతరాలు కలగకుండా సిబ్బందితో భద్రత కల్పించారు

# హుస్సేన్ బికి నివాళులు అర్పించిన అర్తి మల్ల





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండలం పెదకూరపాడు గ్రామం లోని 161వ బూత్ కో కన్వీనర్ అయిన షేక్ సైదావలి తల్లి నీ షేక్ హుసీన్ బీ మరణించిన విషయం తెలుసుకుని టీడీపీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఆర్తిమల్ల రమేష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, క్లస్టర్ ఇంచార్జ్ షేక్ అజీముల్లా, మండల తెలుగు యువత అధ్యక్షులు గల్లా శివ, మండల నాయకులు గుడిపూడి బాబురావు లు వెళ్లి నివాళులు అర్పించి శోక సముద్రం లో వున్న సైదావలి ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలియజేసారు

# చిర్రా కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మాలపాటి





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గం పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామ నాయకులు చిర్రా సుబ్బారెడ్డి చిర్రా ఇటీవల మరణించగా సుబ్బారెడ్డి పెద్దకర్మ కార్యక్రమం సందర్భంగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ నాయకులు తదితరులు

## వెన్నా సాంబశివరెడ్డి సోదరుడికి నివాళులు అర్పించిన కొమ్మలపాటి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గం బెల్లంకొండ మండలం నాగిరెడ్డిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వెన్నా సాంబశివ రెడ్డి సోదరుడు మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి భౌతికయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

## ఏపీకి మరో భారీ పెట్టుబడి.. ఏకంగా రూ. 98 వేలకోట్ల




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో భారీ శుభవార్త అందింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మరో భారీ పెట్టుబడి ఏపీకి రానుంది. రిలయన్స్ సంస్థ జాయింట్ వెంచర్ అయిన డిజిటల్ కనెక్షన్ ఏపీలో ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. 11 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు డిజిటల్ కనెక్షన్ బుధవారం (నవంబర్ 26) ప్రకటన విడుదల చేసింది.

విశాఖపట్నంలో ఒక గిగావాట్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిన డిజిటల్ కనెక్షన్.. 2030 నాటికి వచ్చే ఐదేళ్లలో 11 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డుతో డిజిటల్ కనెక్షన్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

మరోవైపు డిజిటల్ కనెక్షన్ అనేది రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్రూక్‌ఫీల్డ్, డిజిటల్ రియాలిటీ జాయింట్ వెంచర్, ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ల ద్వారా డిజిటల్ మౌలిక సదుపాయాలను నిర్మించడంపై దృష్టి పెడుతుంది.

మరోవైపు విశాఖపట్నంలో ప్రపంచస్థాయి ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు గూగుల్ ప్రకటించిన కొద్ది రోజుల్లోనే మరో ఏఐ డేటా సెంటర్ విశాఖపట్నానికి రానుండటం విశేషం. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ ఇదే కావటం విశేషం.

మరోవైపు విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా రిలయన్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర పీఎంఎస్ ప్రసాద్ విశాఖలో రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తుందని ప్రకటించారు. ఒక గిగావాట్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు తొలిరోజే దీనిపై ఒప్పందం జరిగింది. అందుకు అనుగుణంగానే రిలయన్స్ జాయింట్ వెంచర్ అయిన డిజిటల్ కనెక్షన్ విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ డేటా సెంటర్ సుమారుగా 400 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

## సిఐ రమేష్ బాబు పై వంకదారి చిన్న చెన్నప్ప చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండిస్తున్నాము ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర మాదిగ

**క్రైమ్ కౌంటర్ న్యూస్ : కొలిమిగుండ్ల**

నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం మరియు కొలిమిగుండ్ల నందు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో

ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎం .నాగేంద్ర మాదిగ మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలం కలవటాల గ్రామానికి చెందిన వంకదారి చిన్న చెన్నప్ప కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సీఐ రమేష్ బాబు పై ఉద్దేశపూర్వకంగా అసత్య ఆరోపణలు చేస్తే సహించబోమని

ఏపీ ఎమ్మార్పీఎస్ తరఫున పూర్తిస్థాయిలో ఖండిస్తున్నామన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు మండలంలోని ప్రజలందరికీ నిరుపేదలకు అందుబాటులో ఉండి అన్యాయం జరిగిన ప్రజల పక్షాన అండగా ఉండి అందరికీ సకాలంలో న్యాయం చేస్తూ ప్రజల పక్షాన ఉంటూ నిరంతరం సేవలందిస్తున్నారని అటువంటి సీఐ రమేష్ బాబు పై ఉద్దేశపూర్వకంగా ఆరోపణ చేస్తూ అధికారులను ఇబ్బంది పెట్టే ధోరణిలో వంకదారి చిన్న చెన్నప్ప బెదిరింపులకు గురి చేస్తే సహించబోమని ప్రభుత్వ అధికారుల మీద ప్రజల మీద అక్రమ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తే జాతీయ ఎస్సీ కమిషన్ మరియు రాష్ట్ర ఎస్సీ కమిషన్ మరియు జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టు జడ్జి గారి దృష్టికి దృష్టికి తీసుకెళ్తామని అదేవిధంగా కొలిమిగుండ్ల మండలంలో మరియు ఇటిక్యాల గ్రామం నందు బినామీ లతో ఎంతోమందితో డబ్బులు లక్షలకు లక్షలు పుచ్చుకొని ప్రభుత్వ భూమి 112/సి 1 లో సుమారు 80 ఎకరాలు అక్రమంగా దౌర్జన్యంగా ప్రభుత్వ అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ




కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తూ వారితో లక్షలకు లక్షలు డిమాండ్ చేస్తూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతూ కేసులకు సంబంధించిన పరిహారం ప్రభుత్వం నుండి అక్రమంగా ఆర్థిక సాయం తీసుకుంటూ నీతి నిజాయితీ గల అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తూ కొలిమిగుండ్ల మండలంలోని ప్రజలను అధికారులను ఇబ్బందులు గురి చేస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధపడతామని చిన్న చెన్నప్పపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నీరు గార్చకుండా పరిరక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం .నాగరాజు మాదిగ మరియు ఎంఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు మంగలి కంబగిరి మాదిగ ఎంఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చంటి పాల్గొన్నారు

## పోయిన '21 సెల్ ఫోన్'లను రికవరీ చేసిన సత్తెనపల్లి పోలీసులు..!

బాధితులకు డి ఎస్ పి 'ఎం. హనుమంతరావు' ఆధ్వర్యంలో ఫోన్లు అప్పగించిన సీఐ నాగమల్లేశ్వరరావు..

పోలీస్ సిబ్బంది కృషి ' కి ' ధన్యవాదాలు తెలిపిన బాధితులు...





**పల్నాడు జిల్లా,సత్తెనపల్లి,నవంబర్ 26(క్రైం కౌంటర్ డెస్క్):** పోయిన వస్తువు తిరిగి దొరకలంటే సాధ్యపడే ప్రసక్తే లేదు.అలాంటిది తమ ఫోనులు పోయాయి అంటూ 21 బాధితులు వేరు వేరు దినాలలో సత్తెనపల్లి పోలీసులను సంప్రదించి వారు ఫోన్ లను దొంగలించబడ్డాయి అని మరికొందరు పోయాయి అని కంప్లైంట్ ఇచ్చారు.దింతో సత్తెనపల్లి డి ఎస్ పి ఎం.హనుమంతరావు శరథ్యంలో సీఐ నాగమల్లేశ్వరరావు మరియు పోలీస్ సిబ్బంది రంగంలో దిగి విచారణ చెప్పట్టారు.ఆధునిక సాంకేతిక పరికరాల ద్వారా పోయిన 21 సెల్ ఫోన్ లను బాధితులకు బుధవారం సాయంత్రం సత్తెనపల్లి పోలీస్ కార్యాలయంలో లో అప్పగించారు. అనంతరం బాధితులు ఎన్నో రోజుల తరువాత పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను తిరిగి పొందిన ఆనందంలో డి ఎస్ పి హనుమంతరావు మరియు పోలీస్ సిబ్బంది కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎవరైనా సెల్ ఫోన్ దొంగలించిన లేదా పోగొట్టుకున్న వెంటనే 'సి ఈ ఐ ఆర్ పోర్టల్'లో వివరాలను నమోదు చేసుకోవాలని తద్వారా ఆన్లైన్ లో కంప్లైంట్ నమోదు అవుతుందని అలాగే దొరికిన వెంటనే సంబంధిత వారికీ అప్పగించేందుకు వీలుఉంటుందని సూచించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే తెనాలి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** మంగళగిరి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, ప్రముఖులుతో కలిసి పాల్గొని డా'బి'ఆర్ అంబేద్కర్ కి నివాళులర్పించిన గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ఒంగోలు, నవంబరు 26 : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా బుధవారం వివిధ వర్గాల వారు ఘనంగా నిర్వహించారు. ఒకవైపు ప్రభుత్వపరంగా యంత్రాంగం, మరోవైపు దళిత, ప్రజాసంఘాలు, ఇతర సంస్థల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటూ ప్రతిజ్ఞలు, ర్యాలీలు నిర్వహించారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైనదని కొనియాడారు. ఒంగోలులో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో స్థానిక హెచ్‌సీఎం కాలేజీ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజాబాబు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తోపాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ప్రతిజ్ఞ చేశారు.



మార్కాపురం పట్టణంలో జరిగినకార్యక్రమంలో అక్కడ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, అంబేడ్కర్ విగ్రహాల వద్ద రాజ్యాంగ దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. వివిధ వర్గాల ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com